ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.9। కనిష్ఠం 22.9

నిజామాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 24 మార్చి 2024





• నవీపేటలో జన వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు

నిజామాబాద్ అర్బన్, మార్చి 23: జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు, విముక్తి కోసం పోరాడిన విప్లవవీరుడు భగత్‌సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు. శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంతోపాటు, బోధన్, ఆర్మూర్ డివిజన్‌లలోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయుని త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 20 ఏళ్ల వయస్సులోనే బ్రిటిష్ వాళ్లతో పోరాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్‌కు ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అదేవిధంగా పాఠ్యపుస్తకాల్లో భగత్‌సింగ్ జీవితచరిత్రను చేర్చి ఆయన జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా నగరంలోని రాష్ట్రపతి రోడ్‌లోగల భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, రంజిత్, నవీన్, కృష్ణ, శివాజీ, రమేష్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో...

భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో స్వదేశీ పాలకుల దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ నాయకులు రాజేశ్వర్, వనమాల సత్యం, శివకుమార్‌లు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నగరంలోని రాష్ట్రపతి రోడ్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



నగరంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

పార్లమెంట్ ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు

- పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో అధికారుల నిమగ్నం
- ఎన్నికల నోటిఫికేషన్ నాటికే పోలింగ్ కేంద్రాల్లో వసతులు
- పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు అధికారుల కసరత్తు
- జిల్లాతో పాటు అంతర్ జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు

నిజామాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల కోడ్ ను అమలు చేయడంతో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడంతో పాటు పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచే జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో పాటు సరిహద్దులతో పాటు అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వాహన తనిఖీలతో పాటు ఎలాంటి ఆందోళనలు జరగకుండా అభ్యర్థులు ప్రశాంతంగా ప్రచారం నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నిబంధనలను పాటించే విధంగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో మోడల్ కోడ్ అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నారు.

1807 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ రావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 1807 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 16లక్షల 72,118 మంది ఓటర్లు ఓట్లు వినియోగించుకునే విధంగా మౌలి క వసతులను కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఆర్మూర్‌లో 217 పోలింగ్ కేంద్రాలు ఉండగా, బోధన్‌లో 246, నిజామాబాద్ అర్బన్‌లో 289, రూరల్‌లో 293, బాల్కొండలో 246, కోరుట్లలో 262, జగిత్యాలలో 254 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో కొన్నింటిలో అన్ని వసతులు ఉండగా మరికొన్నింటిలో వసతులు తక్కువగా ఉండటంతో పోలింగ్ నాటికి అన్ని వసతులను కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న ఇవ్వనుండటంతో ఆలోపే ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 10వేలకు పైగా సిబ్బందిని నియమించనున్నారు. వీరిలో పీవోలు, ఏపీవోలతో పాటు ఇతర సిబ్బందికి ఈవీఎంలపై శిక్షణ ఇవ్వనున్నారు. వీరితో పాటు అదనంగా మరో 30 శాతం మంది సిబ్బందిని ఈ ఎన్నికల కోసం వినియోగించనున్నారు. వీరందరికి నోటిఫికేషన్ ముందే కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శిక్షణ ఇవ్వనున్నారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న ఇచ్చి 25 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మే 13న పోలింగ్ జరగనుంది. పోలింగ్ తర్వాత డిచ్‌పల్లిలోని సీఎంసీ భవనంలో ఈవీఎంలను ఉంచడంతో పాటు కౌంటింగ్ చేసేందుకు భవనంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గాల పరిధిలో మోడల్ కోడ్ అధికారులను నియమించి అనుమతులను ఇస్తున్నారు. సువిధ యాప్ ద్వారా నమోదు చేసుకుంటే ఈ అనుమతులను మంజూరు చేస్తున్నారు.



సాలూర చెక్‌పోస్టును పరిశీలిస్తున్న అధికారులు



కందకుర్తి చెక్‌పోస్టును పరిశీలిస్తున్న అధికారులు

18 వరకు చెక్‌పోస్టులు

ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే జిల్లా సరిహద్దులతో పాటు అంతర్ జిల్లా సరిహద్దుల్లో 18 వరకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా శాఖల అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను విధుల్లో నియమించారు. మహారాష్ట్ర సరిహద్దులోని సాలూరా, కందకుర్తి, పోతంగల్, కద్గాంలలో ఈ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కమ్మర్‌పల్లి, మెండోరా, ఇందల్వాయి, వర్నితో పాటు ఇతర ప్రాంతాల్లో అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇవేకాకుండా ప్రధాన రహదారులపై కూడా కొన్ని చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను కొనసాగిస్తున్నారు.

ఎన్నికల బందోబస్తు కోసం 4 వేల మంది పోలీసులను వినియోగించనున్నా రు. షెడ్యూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఆయా ఏసీపీల పరిధిలో ప్రత్యేక బృందాలను నియమించారు.



పోతంగల్ చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ రాథోడ్





రేపు హున్సాలో పిడిగుద్దులాట

• 125 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందంటున్న గ్రామస్థులు



బోధన్ రూరల్, మార్చి 23: దేశంలో ఎక్కడాలేని విధంగా హోలీ పండగ రోజు తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న సాలూర మండలంలోని హున్స గ్రామం పిడిగుద్దులాటతో ప్రత్యేకత చాటుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా 125యేళ్లకు పైగా ఆనవాయితీగా హోలీ పండగ రోజు పిడి గుద్దులాట కొనసాగుతోంది. గ్రామ శ్రేయస్సు కోసం కుల, మత విబేదాలు లేకుండా ఐక్యత, ఆత్మీయతతో పిడిగుద్దులాట ఆడుతారు. ప్రతి యేటా పోలీసులు అభ్యంతరాలు వ్యక్తం చేసిన గ్రామస్థులంతా ఐక్యతతో నచ్చ చెబుతారు. పిడిగుద్దులాటను ఓ సారి నిలిపివేస్తే గ్రామానికి తీవ్ర నష్టం వాటిల్లిందని గ్రామస్థులంటున్నారు. తాతల కాలం నాటి నుంచి కొనసాగుతున్న పిడిగుద్దులాటను ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని గ్రామస్థులు ముక్త కంఠంతో చెబుతారు. ఎంతో ఉత్కంఠంగా సాగే పిడిగుద్దులాటను గ్రామస్థులు ఆనందోత్సాహాలు, హోలీ కేరింతల మధ్య ఆడుతారు. ఈ ఆటను చూసేందుకు గ్రామంలో ప్రతి ఇంట ఆడపడుచులు అత్తారింటి నుంచి పిల్లల పాపలతో వస్తారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాక మహారాష్ట్ర కర్ణాటక నుంచి పిడిగుద్దులాటను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తారు.

● పిడిగుద్దులాట సాగేది ఇలా..

హోళీ పండగను పురస్కరించుకుని ఆదివారం కామదహనం ఉంటుంది. మరుసటి రోజు సోమవారం గ్రామంలో పిడిగుద్దులాట ఉంటుంది. ఉదయం హోళీ పండుగ ముగించుకుని మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం సమయంలో పిడిగుద్దులాట ప్రారంభానికి ముహూర్తం నిర్ణయిస్తారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న హనుమాన్ మందిరం పిడిగుద్దులాటకు వేదిక అవుతుంది. గ్రామ పెద్దలు ఐక్యతతో ఏర్పాట్లు చేస్తారు. ఆలయం ప్రాంగణంలో ఐదారు ఫీట్ల ఎత్తుగల స్తంభాలను అమర్చి వీటికి బలమైన తాడును కడతారు. కుస్తీ పోటీలు ముగియగానే పిడిగుద్దులాటకు రంగం సిద్ధమవుతుంది. డప్పు వాయిద్యాలతో హోళీ కేరింతలు కొడుతు గ్రామ పెద్దలను వేదిక వద్దకు తీసుకోస్తారు. ఈ క్రమంలో గ్రామస్థులు రెండు గ్రూపులుగా విడిపోయి రెండు వైపులా మొహరిస్తారు. గ్రామ పెద్దలంత వేదిక వద్దకు చేరుకోగానే పిడిగుద్దులాట మొదలవుతుంది. తాడుకు ఇరువైపులా ముందు వరుసలో ఉన్నవారు ఎడమ చేతితో తాడును పట్టుకుని కుడిచేతితో ఒకరినొకరు గుద్దుకుంటారు. సుమారు 10నిమిషాల పాటు ఆగకుండా పిడిగుద్దుల వర్షం కురుస్తోంది. గ్రామ పెద్దల సూచన మేరకు ఆట ముగిస్తారు. పిడిగుద్దులాటలో చిన్నచిన్న గాయాలవుతాయి. ఈ గాయాలపై సున్నం పూస్తారు. పిడిగుద్దులాట అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని హోళీ పండగ శుభాకాంక్షలు తెలుపుకొంటారు. వయో భేదం లేకుండా పిడిగుద్దులాటలో పాల్గొనడం విశేషంగా కనిపిస్తోంది. గ్రామస్థులు కలిసికట్టుగా పిడిగుద్దులాటను జరుపుకొంటారు. ఈ ఆటను తిలకించేందుకు సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర ప్రాంత వాసులు బోధన్, కోటగిరి, మండలాల నుంచి అనేక గ్రామాల ప్రజలు తిలకించేందుకు వందల సంఖ్యలో తరలివస్తారు.



తెగులు సోకిన సజ్జ పంట



ఆర్మూర్‌లో సాగు చేస్తున్న సజ్జ పంట

సజ్జ పంటకు తెగులు.. ఆందోళనలో రైతులు

ఆర్మూర్‌రూరల్, మార్చి 23: ఆర్మూర్ సబ్ డివిజన్‌లోని వివిధ మండలాల్లో సాగు చేసిన సజ్జ పంటకు కత్తెర పురుగు, మొగిలి పురుగు తెగులు సోకింది. సిరులు కురిపించే సజ్జ పంటకు తెగులు సోకడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఆర్మూర్, బాల్కొండ ప్రాంతాల్లో సుమారు 40వేల ఎకరాల్లో రైతు సజ్జ పంట సాగు చేస్తున్నారు. ఇప్పటికే సజ్జ పంటకు తెగులు సోకి కొంత మేరకు పంట నష్టం జరిగింది. దీంతో పంట దిగుబడులపై రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. కత్తెర పురుగు మొగిలి పురుగు తెగులు నివారణ కోసం రైతులు మందులను పిచికారి చేస్తున్నప్పటికీ తగ్గడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో రైతులు రెండు నుంచి మూడు సార్లు పంటకు మందును పిచికారి చేసినప్పటికీ పురుగు చావడంలేదని రైతులు పేర్కొంటున్నారు. తెగులు నివారణకు క్లోరంత్ర నిలిప్రోల్ 80ఎంఎల్ లేదా ఇమమెక్టిన్ బెంజాయేట్, నోవనూరన్ 300ఎంఎల్ లేదా క్లోరంత్ర ప్రోల్, సైలోత్రిన్ 100ఎంఎల్ మందును 200లీటర్ల నీటిలో కలిపి ద్రావణాన్ని పంటకు పిచికారి చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. వారి సూచన మేరకు నాణ్యమైన మందును పిచికారి చేసినప్పుడే పంట సోకిన పురుగు నివారించవచ్చు. పసుపు, ఎర్రజొన్న పంటల అధిక విస్తీర్ణంలో సజ్జ పంట సాగు చేస్తున్నారు. పసుపు, ఎర్రజొన్నలకు మంచి ధర లభించడంతో సజ్జలకు సైతం మంచి ధర వస్తుందని ఆశించిన రైతులకు ధర ఆశజనకంగా కనిపించింది. గత సంవత్సరం సజ్జలకు క్వింటాలుకు రూ.3000 నుంచి రూ.3500వరకే ధర లభించింది. కానీ ఈ సంవత్రం క్వింటాలుకు రూ.6000 నుంచి రూ.7000 వరకు వస్తాయని రైతులు ఆశించారు. పంటకు పురుగు సోకడంతో దిగుబడులు తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి

లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన సదస్సు

నిజామాబాద్ లీగల్, మార్చి 23: పిల్లలపై లైంగిక వేధింపులు, ఎన్‌డీపీఎస్ చట్టాలపై న్యాయసేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయాధికారి సునీత కుంచాల హాజరై మాట్లాడారు. పిల్లలపై జరిగే పలు లైంగిక వేధింపులకు, డ్రగ్స్ కేసులకు సంబంధించిన చట్టాలు ఫోక్సో, ఎన్‌డీపీఎస్ గురించి శిక్షణ తరగతులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి పి.పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి గోపికృష్ణ, చైతన్య, ఏఎస్‌పీ శేషాద్రిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు గోపాలకృష్ణ గోకులే, పోలీస్ శాఖ, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ, సఖీ సెంటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,4.00,7.00,10.00

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinepolis సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న, గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మైత్రి 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



AAA ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్
PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌల్లి, ఆట్రియమ్ - గచ్చిబౌల్లి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్
INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ
Miraj: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్
Cinepolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ
ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కోంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి
ఏషియన్ షా షహెన్‌షా చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ గచ్చిబౌల్లి
తారకరామ థియేటర్స్ ఐసిఐఎల్ ఎక్స్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	లినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర క.మం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘనపూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - ఆమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	శివరంజని డీలక్స్ - ఇబ్రహీంపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,1.20,7.20

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ **11.15am**

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ **2.00pm**
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ **11.15am**

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
PVR ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - విజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పిఐఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాటినీశోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవానీ 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



DISTRIBUTION BY PVR INOX PICTURES



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న జిల్లా ఐసీడీఎస్ అధికారిణి రసూల్‌బీ

బాలింతలు, గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి : రసూబీ

మోర్తాడ్, మార్చి23: గర్భిణీలు, పిల్లలు, బాలింతలు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పోషకాలను తీసుకొని ఆనందంగా ఉండాలని జిల్లా ఐసీడీఎస్ అధికారిణి రసూల్‌బీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పోషణ పక్షోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్‌లు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేసే పోషకాలు క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు అన్నప్రసాన చేయించారు. కార్యక్రమంలో స్వర్ణలత, జ్ఞానేశ్వరి, ఉషారాణి,అంగన్‌వాడి టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ కట్టడాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

బల్దియాలో అక్రమ కట్టడాల పరిశీలన

ఆర్మూర్ టౌన్, మార్చి 23: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఎంఆర్ గార్డెన్ వెనుక అక్రమ కట్టడాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించడం లేదని, మున్సిపల్ చట్టంకు వ్యతిరేకంగా నిర్మాణం కొనసాగిస్తుండడంతో నోటీసులు జారీ చేశామని కమిషనర్ తెలిపారు. ఆయన వెంట టౌన్‌ప్లానింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.



అమీర్‌నగర్ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మత్తు పదార్థాలపై అవగాహన

కమ్మర్‌పల్లి, మార్చి 23: ఇటీవల కాలంలో మత్తుపదార్థాల కారణంగా విద్యార్థులు, యువత చెడుదారులు పడుతున్నారని, వీటిపట్ల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండంలోని అమీర్‌నగర్ స్థానిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు మత్తు పదార్థలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థలు కలిపిన చాక్లెట్‌లు విక్రయిస్తున్నారని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల జోలికి వెళ్లమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు వై.విలాస్, డి.అశోక్, డి.గంగాధర్, గంగకిషన్, మానస, విద్యార్థులు పాల్గొన్నారు



నూత్‌పల్లిలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఏసీడీపీవో జ్యోతి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

డొంకేశ్వర్, మార్చి 23: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ ఆర్మూర్ ప్రాజెక్టు, ఏసీడీపీవో జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని నూత్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో పోషణ పక్షంలోభాగంగా పోషకాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం, ఆకు కూరాలలో పౌష్టికాహారాన్ని ఉంటుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంట సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడి టీచర్‌లు కళావతి, తదిరతులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి, మార్చి23: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో సుమారు 676పశువులు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారిణి డాక్టర్ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రాజ్‌కుమార్, పశువైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ముప్కాల్, మార్చి23: బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తోడుపునూరి భూలక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను, కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన గొల్లవత్రి మల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబసభ్యులను శనివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల బాటలో నడవాలి

● ఎస్‌ఎఫ్‌ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు ● వర్ధంతి సందర్భంగా నాయకులు, విద్యార్థుల ఘన నివాళ్లు

ఆర్మూర్ టౌన్, మార్చి 23: దేశప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేశ్‌ల బాటలో నడవాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు అన్నారు. శనివారం పట్టణంలోని సిద్దార్థ కళాశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేశ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలియాన్‌వాలా బాగ్‌లో జరిగిన మారణకాండను చూసిన భగత్‌సింగ్ బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని దృఢనిశ్చయంతో పని చేశారని, జైల్లో వేసిన కూడా సమస్యలపై పోరాటాలు చేసిన వారని నేటి యువత వారి ఆశయాల కోసం దోపిడిలేని సమాజం కోసం వీరి బాటలో నడ వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జవహర్ సింగ్, అక్షయ్, అర్వింద్, శీను, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్: అలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్, రాజ్ గురు, సుకదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందరభంగా భగత్‌సింగ్ విగ్రహానికి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐఎంఎల్ ఏరియా నాయకులు రాజన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 23ఏళ్ల వయస్సులోనే తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాటం చేశారన్నారు. వారి విరోచిత పోరాటాన్ని వారసత్వంగా తీసుకొని నేటి నల్లదొరలు సాగిస్తున్న పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగభృతి ఇవ్వకుండా, మోసగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సంజీవ్, రవి, ఎర్రన్న, రాజు, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం స్వాతంత్ర్య పోరాట అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి ఘనంగా జరిపారు. స్థానిక ఉద్యమకారుల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేశ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు యామ నర్సయ్య, దశరథ్, బాబురావు, మామిడి గంగాధర్, ముత్తెన్న, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్ని గడగడలాడించి దేశంకోసం ఉరికంభం ఎక్కిన షాహీద్ భగత్ సింగ్, సుకు దేవ్, రాజ్‌గురుల 93 వ వర్ధంతిని కమ్మర్‌పల్లిలో సీపీఐఎం ఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) ఆధ్వర్యంలో శనివారం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు సారా సురేష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణతర్పనం చేసిన భగగత్‌సింగ్, రాజ్‌గురు, సుకుదేవ్‌ల జీతిత చరిత్రను, వారి త్యాగాలను గుర్తు చేశారు. వారి ఆశాయాలను కొనసాగించాలన్నారు. ఇందులో మండల కార్యదర్శి బి.అశోక్, నాయకులు బాలయ్య, కిషన్, సత్తెక్క ఆనంద్, అశోక్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

● 'భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి'

డిచ్‌పల్లి: భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని టీయూ పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జయంతి వర్సిటీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి వర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావలని కేంద్ర ప్రభుత్వం విద్యాను కాషాయికరణ చేయాలనే కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానం తీసుకొచ్చారని ఇప్పటికే కొన్ని రాష్ట్రల్లో సిలబస్ లో స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర తొలగించారని ఆరోపించారు. శాస్త్రీయంగా ఉన్న పాఠ్యాంశాలను తొలగిస్తు అశాస్త్రీయమైన పాఠాలు పుస్తకాల్లో చేరుస్తున్నారని ఆమె అన్నారు. భగత్ సింగ్ చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని నూతన విద్యా విధానం రద్దు చేయలన్నారు. ఇందులో నాయకులు రవీందర్, ఆకాశ్, అనిల్, రాకేశ్, అఖిల్, ఆదిత్య, అశ్విత్, పాల్గొన్నారు.

● 'స్వాతంత్ర్య భావజాలలు కలిగిన వ్యక్తి'

భగత్ సింగ్ చిన్నతనం నుంచే స్వాతంత్ర్య భావజలం కలిగిన వ్యక్తి అని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి పురష్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



టీయూలో బలిదాన్ దివాస్ నిర్వహిస్తున్న ప్రొ.చంద్రశేఖర్

ఈ సందర్భంగా సాయినాథ్‌మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. బ్రిటిష్ కంబధ హస్తల నుంచి భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఇన్‌కిలబ్ జిందబాద్ అంటూ బ్రిటిష్ వారు దేశం వెళ్లాలని నినాదాలు చేశారు. 23ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ఉరికంబం ఎక్కిన గొప్ప నాయకుడు భగత్‌సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎఫ్‌టీయూ నాయకులు జేపీ గంగాధర్, సాయిరెడ్డి, సుప్రియ, బాబన్న, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మగౌడ్, నారాయణ, ప్రతాప్, గంగారం, రాములు, లక్ష్మీ, పాల్గొన్నారు.

● టీయూలో బలిదాన్ దివాస్

తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద దేశ సేవలో మనమందరం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు లను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి ఆశయాలతో విద్యార్థులు ముందుకెళ్లాలని ప్రొ.వాసం చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఏబీవీపీ వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ధైర్యసహసాలను విద్యార్థులు ఎప్పుడు గుర్తుంచుకోవాలని స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిపికొట్టిన మహానీయుల చరిత్ర అందరికి ఆదర్శనియమన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, అమృత్ చారి, నాగరాజు, పావని, అనిల్, మణి, తరుణ్, రాము, మహర్షి, పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్‌లో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి కమాండెంట్ రాంప్రకాశ్ నివాళ్లు అర్పించారు.



మెంట్రాజ్‌పల్లిలో నివాళ్లు అర్పిస్తున్న పీవైఎల్ నాయకులు



మోర్తాడ్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లిలో వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

కారు ఢీకొని మూడేళ్ల బాలుడి మృతి

● కారు రివర్స్ తీస్తుండగా ఘటన
● నిర్మల్ జిల్లాలో విషాదం
● నిందితుడు నిజామాబాద్ జిల్లావాసి

ఖానాపూర్, మార్చి 23: అజాగ్రత్త.. నిర్లక్ష్యం.. ఓ మూడేళ్ల చిన్నారి నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటన నిర్మల్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సాధుల మహేష్ అనే వ్యక్తి నిర్మల్ జిల్లాలోని కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో గత రెండు నెలలుగా ఆర్ఎంపీ వైద్యుడిగా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం బయటకు వెళ్లేందుకు కారును తీశాడు. అయితే కారును రివర్స్ తీసే క్రమంలో మహేష్ అత్యంత వేగంతో.. అజాగ్రత్తగా నడిపాడు. దీంతో అక్కడే తన ఇంటి ముందు ఆడుకుంటున్న అదే గ్రామానికి చెందిన మోతె నర్సయ్య కుమారుడైన మహర్షి (3) అనే బాలుడిని ఒక్కసారిగా ఢీకొట్టింది. కారు వెనక టైర్లు మహర్షిపై ఎక్కడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మహర్షి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కడెం ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా.. ప్రమాదానికి కారణమైన మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



మృతి చెందిన బాలుడు మహర్షి



ప్రమాదానికి కారణమైన కారు ఇదే

చైర్‌పర్సన్‌కు లయన్స్ సభ్యుల సన్మానం

ఆర్మూర్ టౌన్, మార్చి 23: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో శనివారం నూతన మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్‌లను శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాసు అభినందించి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుజరాతి నివేదన్, కార్యదర్శి అల్జాపూర్ రాజేష్, మాజీ అధ్యక్షుడు చేపూర్ గణేష్, సభ్యులు శ్రీనివాస్, నసీరోద్దిన్, వేణు, సంతోష్, సాయివర్మ, కోడే స్వామి, దొండి నారాయణవర్మ, అల్జాపూర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ ఛైర్‌పర్సన్‌ను సన్మానించిన లయన్స్ సభ్యులు



బాల్కొండలో వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే చేయాలి : ఆర్మూర్ ఆర్డీవో

ముప్కాల్, మార్చి23: బాల్కొండ మండల కేంద్రంలోని సర్వే 1333 వివాదాస్పద స్థలంలో ఎలాంటి అపోహాలకు తావు లేకుండా సర్వే చేయాలని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి సర్వేను పరిశీలించారు. 224.19ఎకరాల స్థలంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇచ్చిన ఫిర్యాదులో ఆ ప్రభుత్వ స్థలంలో అధికారులు సర్వే చేపడుతున్నారు. ఈ మేరకు సర్వేను ఆర్డీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. గతంలో లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఏలాంటి గొడవలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే చేయాలన్నారు.

● ఇంటింటా పట్టాలు పరిశీలన

1995లో వివాద ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇచ్చిన పట్టాలను అధికారులు ఇంటింటా తిరుగుతూ పరిశీలించారు. అయితే అప్పటి నుంచి పట్టాలను కొందరు రియాల్టర్లు ఫేక్ పట్టాలను సృష్టించి పేదప్రజల అవసరాలను అసరగా తీసుకొని అందినకాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇంటింటికి తిరుగుతూ పట్టాలను పరిశీలించి పనిలో పడ్డారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, డీటీ వినోద్, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

సొసైటీకి తాళం వేసిన రైతులు

కమ్మర్‌పల్లి, మార్చి 23: మండలంలోని కోనాసముందర్ సహకార సంఘంలో గతకొంతకాలంగా కార్యదర్శి భారీ అవకతవకలు పాల్పడుతున్నట్లు.. సొసైటీ నిధులు సొంతానికి వాడుకున్నట్లు సొసైటీ పరిధి గ్రామాల రైతులు లెక్కలు చూపాలని డిమాండ్ చేస్తూ శనివారం సొసైటీ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం సొసైటికి తాలంవేశారు. ఈ మెరకు విచారణ నిమిత్తం జిల్లా కలెక్టర్‌ను కలువనున్నట్లు రైతులు తెలిపారు. సొసైటి కార్యదర్శి రాజేశ్వర్ భారీగా అవకతవకలు పాల్పడుతున్నాడన్న పక్క సమాచారంతో రైతులు శనివారం కార్యదర్శి రాజేశ్వర్‌ను నిలదీయగా.. పొంతనలేని సమాదానాలు చెప్పడంతో సంతృప్తి చెందని రైతులు సొసైటీకి తాళం వేశారు. గతంలో రెండు లారీల యూరియా విక్రయాలతో వచ్చిన డబ్బులు 8లక్షల 80వేలు కార్యదర్శి రాజేశ్వర్ తన సొంతానికి వాడుకున్నట్లు రెండు నెలలక్రితం రైతులు నిలదీయగా అట్టి డబ్బులు తానే చెల్లిస్తానని రైతుల సమక్షంలో ఒప్పుకున్నట్లు రైతులు తెలిపారు. ఈ విషయమై రాజేశ్వర్‌పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు స్థానిక, సొసైటీ పరిధి రైతులు తెలిపారు.

ఆర్మూర్‌లో మహిళ దారుణహత్య

● గొంతుకోసి చంపిన దుండగుడు

ఆర్మూర్ టౌన్, మార్చి 23: పట్టణంలోని సంతోష్‌నగర్‌లో రాసురి లాస్య (22) అనే మహిళను శనివారం గుర్తుతెలియని దుండుగులు గొంతుకోసి దారుణహత్య చేశారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్య రెండేళ్ల కిందట ఆర్మూర్‌కు చెందిన రాసూరి రాకేష్‌ను వివాహం చేసుకుంది. వారికి 8నెలల శ్రీలక్షణ అనే పాప ఉంది. భర్త రాకేష్ బతుకుదెరువు కోసం 8 నెలల క్రితం దుబాయి వెళ్లాడు. శనివారం ఉదయం అత్త చిన్నుబాయి కోరుట్లలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్ళింది. మధ్యాహ్నం వరకు కాలనీలో ఉన్న ఒకరి ఇంట్లో బీడీలు చేసుకున్న లాస్య సేదాతీరడానికి తన కూతురుతో ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని దుండగులు లాస్యను హత్య చేసి ఉంటాడని కాలనీవాసులు భావిస్తున్నారు. మృతురాలి కూతురు ఏడుపు విని పక్కింట్లో ఉన్న చిట్టి అనే మహిళ వెళ్లి చూడగా లాస్య రక్తపు మడుగులో పడి ఉంది. దీంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌హెచ్‌వో రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ ద్వారా వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

నందిపేట, మార్చి 23: మండలంలోని కౌల్‌పూర్ గ్రామపరిధిలో ఉన్న ఎన్‌టీఆర్‌కాలనీకి చెందిన బండారి రవి(20) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందినట్లు ఎస్ఐ జి.రాహుల్ తెలిపారు. శనివారం తన స్నేహితులతో కలిసి మండలంలోని తల్వేద వాగులో చేపలవేటకు వెళ్లిన రవి ప్రమాదవశాత్తు చనిపోయినట్లు పోలీసులు చెప్పారు. మృతుని తండ్రి బండారి నర్సయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.రాహుల్ పేర్కొన్నారు.

చెరువులో పడి పశువుల కాపారి..

డొంకేశ్వర్, మార్చి 23: మండలానికి చెందిన సుంకరి పెద్ద గంగారాం(44) చెరువులో పడి మృతి చెందాడని ఎస్సై రాహుల్ తెలిపారు. మృతుడు గంగారాం గ్రామంలో గేదేలను మెపుతుండేవాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే గేదేలను మేపుకుంటూ చెరువు వైపు వెళ్ళాడు. చెరువు వద్ద నీళ్ల తాగుతున్న గేదేలను కాస్తుండగా చెరువులో లోతు ఎక్కువగా ఉండడంతో మునిగి మృతి చెందినట్టు ఎస్సై తెలిపారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

ఖుద్వాన్‌పూర్‌లో 7 లీటర్ల మద్యం పట్టివేత

నందిపేట, మార్చి 23: మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో శనివారం ఏడు లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ జి.రాహుల్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఒక వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఆ ఇంటిపై దాడి చేసినట్లు పోలీసులు చెప్పారు. మద్యం విక్రయిస్తున్న షాపూర్ సాయన్నను అదుపులోకి తీసుకోని, 7లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు

డిచ్‌పల్లి, మార్చి 23: త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సూచనాల మేరకు బర్ధిపూర్ శివారు బైపాస్ రోడ్డు వెళ్లే దారిలో ఎన్నికల చెక్‌పోస్టును అధికారులు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ -డిచ్‌పల్లి ప్రధాన రహదారిపై రాకపోకాలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. బర్ధిపూర్ శివారులో చెక్‌పోస్టుతో రాజకీయ పార్టీల నాయకులకు కలవరం మొదలైంది.

'పంట రుణాన్ని రూ.2 లక్షలకు పెంచాలి'

జక్రాన్‌పల్లి, మార్చి 23: రైతులకు సింగిల్‌విండో ద్వారా పంట రుణాలను రూ.2లక్షల వరకు పెంచాలని సింగిల్ విండో మహాజన సభలో సభ్యులు తీర్మాణించారు. శనివారం మండలంలోని మునిపల్లి గ్రామంలో సింగిల్‌విండో కార్యాలయంలో ఛైర్మన్ ఎం.సాయిరెడ్డి అధ్యక్షతన విండో మహాజన సభ జరిగింది. సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలను రెండు లక్షల వరకు పెంచాలని తీర్మాణం చేశారు. అంతకు ముందు సంఘ ఆదాయ, వ్యయ నివేదికను సీఈవో ఆర్.మల్లయ్య విండో మహాజన సభలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ ఎం.సాయిరెడ్డి, విండో వైస్‌ఛైర్మన్ రవీందర్, డైరెక్టర్‌లు, విండో సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

జక్రాన్‌పల్లి, మార్చి 23: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామంలో ఆర్మూర్ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఎన్‌ఎస్ఎస్ శిబిరం కొనసాగుతుంది. గ్రామంలో బాలికల విద్య, శ్రీ సాధికారత, ఉపాధి, ఉద్యోగం అనే అంశాలపై ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించారు. సైబర్ నేరాలు, ప్లాస్టిక్ వాడకం, కలిగే నష్టాలను ఇంకుడు గుంతల ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.చైతన్యశాంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి, ప్రోగ్రాం సభ్యులు సవిత, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ముప్కాల్, మార్చి 23: బాల్కొండ ఉమ్మడి ఆయా మండలాల్లో పదవ తరగతి పరీక్షల్లో ప్రశాంతంగా కొనసాగుతున్న ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. మండలంలో 488మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ముప్కాల్ మండలంలో 211మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, మెండోర మండలంలో 355మంది విద్యార్థులకు గాను 354మంది పరీక్షలు రాయగా ఒకరు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి

బోధన్ రూరల్, మార్చి 23: జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. నాడు జాతీయ ఉద్యమ కాలంలో తన పోరాటాలతో తెల్లవారిని గడగడలాడించిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు.కార్యక్రమంలో ప్రగతిశీల పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు చందు, గంగాకిషోర్, రైతు సంఘం నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సీతారామ్, పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు. అలాగే బోధన్‌లోని ఉషోదయ కళాశాలలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గౌతమ్, సాయినాథ్, ఆకాష్, పోశెట్టి, సుధాకర్, అరవింద్, ప్రశాంత్, మారుతిరావు ఉన్నారు.

నవీపేట: జన వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎల్ఎఫ్ నాయకులు

పెద్దబజార్: విప్లవ వీర కిశోరం కామ్రేడ్ భగత్‌సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదం మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుదామని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని దర్నాచౌక్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌కేఎం నాయకులు గంగాధరప్ప, సాయిరెడ్డి, కంజర భూమయ్య, దేవరాం, భాస్కర్, నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దబజార్: మోదీ ప్రభుత్వం మత రాజకీయాలను పెంచి పోషిస్తూ రాజ్యాంగం మార్చడానికి కుట్ర చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటి సారి ఉరి కంబానికి ఎక్కిన మహనీయుడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌లని వారి ప్రాణత్యాగఫలం తోటే భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కంజర భూమయ్య, రాజేశ్వర్, రఘురాం, ముత్యాలు, గంగాధర్, సురేష్ పాల్గొన్నారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. శనివారం సుభాష్‌నగర్‌లోని బీఎల్ఎఫ్ పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్, గురుసుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.



బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



మోస్రాలోని నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో తరుణ్ కుమార్

వందశాతం పన్నుల వసూలు పూర్తి చేయాలి

మోస్రా, మార్చి 23: గ్రామాలలో వందశాతం పన్నుల వసూలు పూర్తి చేయాలని డీపీవో తరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మోస్రా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్‌లను పరిశీలించారు. ఇంటి బకాయిలు, కుళాయి పన్నులను సకాలంలో వసూలు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తడి, పొడి చెత్త నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సాయిబాబా, మోస్రా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సాయిలు, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో మహమ్మద్ రఫీ, మోస్రా పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, చింతకుంట కార్యదర్శి భూమేష్, గోవూర్ కార్యదర్శి ముతీబ్, చేనెంబర్ కార్యదర్శి మహేశ్వరి, తిమ్మాపూర్ కార్యదర్శిపాల్గొన్నారు.

కోటగిరి: గ్రామాలల్లో ప్రజలు, వ్యాపారస్థులు పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఎంపీవో మారుతీ కోరారు. పొతంగల్ మండల కేంద్రంలో శనివారం పన్నుల వసూలుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పొతంగల్ విశాల సహకార పరపతి సంఘం పన్ను 84,647రూపాయలు ఉండగా చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ శాంతేశ్వర్ పటేల్ పన్ను చెల్లించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ వారం రోజుల్లో వందశాతం పన్నులు వసూలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పన్నులు వందశాతం వసూలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్రకాంత్, యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

31 వరకు ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలి

సుభాష్‌నగర్, మార్చి 23: ఈనెల 31 వరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటి పన్నుదారులు బకాయిలు చెల్లించాలని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మందమకరంద్ తెలిపారు. ఆస్తిపన్ను, నీటిపన్ను, ట్రేడ్ లైసెన్సు, యూజర్ చార్జీల పన్నువసూళ్లలో 90 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని ఇంటి పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మేరకు నగరంలోని దుకాణాల యజమానులకు, ఇంటి యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సంవత్సరానికి గాను 40 కోట్ల టార్గెట్‌ను విధించగా ఇప్పటికే 35 కోట్లకు పైగా వసూళ్లు అయ్యాయని మిగతా ఇంటిపన్ను చెల్లించని చెల్లింపుదారులు వెంటనే చెల్లించాలని కోరారు. ఆస్తిపన్నుదారులు ఆన్‌లైన్‌లో కానీ, పౌరసేవా కేంద్రాల్లో కానీ ఆస్తిపన్ను చెల్లించవచ్చని తెలిపారు.

నారాయణ పాఠశాలల ఎంవోసీ సంబరాలు



కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల యాజమాన్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 23: నగరంలోని సుభాష్‌నగర్‌లోగల నారాయణ పాఠశాల ఎంవోసీ సంబరాలు శనివారం న్యూ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జోన్‌లోని ఆర్మూర్, నిజామాబాద్, భైంసా, ఆదిలాబాద్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో విద్యాసంస్థల జీఎం గోపాల్‌రెడ్డి, సాఫ్ట్ స్కిల్స్ పాన్ ఇండియా హెడ్ వేదవతి, ఈ చాంప్స్ హెడ్ స్వాతి, ఈ టెక్నో హెడ్ అనిల్, నిజామాబాద్ జోనల్ ఇన్‌చార్జి శివాజీ పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి

కోటగిరి, మార్చి 23: ఎన్నికల విధులను సిబ్బంది సక్రమంగా నిర్వర్తించాలని బాన్సువాడ ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ రాథోడ్ సూచించారు. పొతంగల్ మండలంలో మహారాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును శనివారం ఆయన తనిఖీ చేశారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ద్వారా వచ్చే వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. డబ్బు, మద్యం వంటివి సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చి వెళ్లే వాహనాల వివరాలను తప్పనిసరి నమోదు చేయాలని సూచించారు. అనంతరం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య, అధికారులు ఉన్నారు.

తొలగించిన ఉద్యోగాన్ని ఇప్పించాలని మహిళ నిరసన

నవీపేట, మార్చి 23: నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గతంలో తాత్కాలిక పద్ధతిన అటెండర్‌గా పని చేసిన సాంబోజి లలిత తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ శనివారం అనారోగ్యంతో ఉన్న తన భర్త శంకర్‌తో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ.. 2011 సంవత్సరంలో తన భర్త శంకర్ నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక పద్ధతిలో అటెండర్‌గా పని చేశాడని అతడు అనారోగ్యానికి గురి కావడంతో 2012నుంచి 2020సంవత్సరం వరకు తాను తాత్కాలిక పద్ధతిన అటెండర్‌గా పని చేశానని ఆమె పేర్కొన్నారు. 4సంవత్సరాల క్రితం అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తనను అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించిందని ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆమె వాపోయారు.

కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు న్యాయం : ఎమ్మెల్యే

మోపాల్, మార్చి 23: కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు న్యాయం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం మోపాల్ సొసైటీ అధ్యక్షులుగా గంగారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి సరైన సమయంలో చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీసం పంట బీమా కూడా కట్టలేకపోయారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంచిప్ప ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో కోట్లాది రూపాయలు వృథా చేసిందని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో రైతులకు చుక్కనీరు కూడా అందించలేకపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమైయ్యారని మండిపడ్డారు. ఎంపీ అరవింద్ తన నిధులను ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలని అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఎంపీ అరవింద్ మళ్లీ రైతులను మోసం చేయడానికి చూస్తున్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. గతంలో రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్‌కు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గోర్కంటి లింగం, సొసైటీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఉమాపతిరావు, నాయకులు యాదగిరి, సాయిరెడ్డి, సతీష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తిరుపతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

'కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు'



మాట్లాడుతున్న దినేష్ కులాచారి

పెద్దబజార్, మార్చి 23: కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం అరవింద్ గెలుపును అడ్డుకోవడానికే మున్నూరుకాపు ఓట్లను చీల్చడానికి బాజిరెడ్డి గోవర్ధన్ పోటీకి సిద్ధమయ్యారని మండిపడ్డారు. పసుపు బోర్డు విషయంలో అనవసర ఆరోపణలు తగదన్నారు. అరవింద్ చేసిన ప్రయత్నాల వల్లే పసుపు ధర పెరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అరవింద్ బోర్డు సాధించారని బోర్డు మంజూరు చేస్తూ భారత ప్రభుత్వం గెజిట్ కూడా ఇచ్చిందన్నారు. 20, 21 ప్యాకేజీ పనుల పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానని హామీ అమలు చేయడం చేతకాని గోవర్ధన్ అసెంబ్లీ ఎన్నికల్లో మంచిప్పలో ఎన్నికల ప్రచారం చేయడానికి కూడా వెళ్లలేకపోయారని అన్నారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసి నిజాంషుగర్ ఫ్యాక్టరీ, సారంగపూర్ ఫ్యాక్టరీలను ఎందుకు తెరిపించలేకపోయారో బాజిరెడ్డి రైతులకు సమాధానం ఇచ్చాకే నామినేషన్ వేయాలన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఎవరిని పోటీకి నిలపాలో పార్టీకి దిక్కుతోచడం లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోతన్‌కర్ లక్ష్మినారాయణ, న్యాలంరాజు, పద్మారెడ్డి, అంబదాస్, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ సీడీపీవో జానకి

కోటగిరి, మార్చి23: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని బోధన్ ఐసీడీఎస్ సీడీపీవో జానకి సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషక పక్వాడ కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటలతో విద్యబుద్ధులు నేర్పుతామన్నారు. ఆకు కూరలు, కూరగాయలు శుభ్రంగా కడిగిన తర్వాతే కోసి వంట చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మిల్లెట్లతో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని, వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, పప్పు దినుసులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మణి, సుమలత, ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

కోటగిరి మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

కోటగిరి, మార్చి 23: కోటగిరి గ్రామ మాజీ సర్పంచ్ హంగర్గ స్వరూప, పలువురు మహిళ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాన్సువాడ నియోజకవర్గ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు షహీద్, కొత్తపల్లి విండో అధ్యక్షులు సునీల్ కుమార్, ఎంపీటీసీ మనోహర్, మాజీ జడ్పీటీసీ శివరాజ్ దేశాయ్, మాజీ సర్పంచ్ బర్ల గంగారాం, నాయకులు శ్రీనివాస్ రావు, అరుణ్ కుమార్, రాజిరెడ్డి, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

బోధన్ రూరల్, మార్చి 23: గ్రంథాలయాలు నేటి యువతకు ఆధునిక విజ్ఞాన భాండాగారాలని పీఆర్‌టీయూ నాయకులు ఇల్తెపు శంకర్, మాజీ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ అన్నారు. శనివారం సాలూర మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం స్వేరోస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లు వేయడంతో గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడానికి యువత తరలివస్తుందన్నారు. కార్యక్రమంలో వసంత్‌కుమార్ పటేల్, రాజేష్ పటేల్, సింగడి పాండు, నజీర్, గ్రంథాలయ ప్రతినిధి లక్ష్మణ్‌లతో నిరుద్యోగులు పాల్గొన్నారు.

పదో తరగతి గణితం పరీక్ష ప్రశాంతం

నిజామాబాద్ అర్బన్, మార్చి 23: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 141 పరీక్షా కేంద్రాల్లో శనివారం జరిగిన గణితం పరీక్షకు మొత్తం 22,135 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 22,081 మంది హాజరు కాగా 54 మంది గైర్హాజరయ్యారు. డీఈవో దుర్గాప్రసాద్ 9, జిల్లా పరిశీలకులు 7, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 48 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ఆల్ఫోర్స్ కళాశాలకు గుర్తింపు లేదు : డీఐఈవో

నిజామాబాద్ అర్బన్, మార్చి 23: నగరంలోని ముబారక్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి గుర్తింపు రాలేదని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి రఘురాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ఫోర్స్ కళాశాల ఎలాంటి అనుమతులు లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు తాము పరిశీలన చేశామని తెలిపారు.

పంట నష్టంపై అధికారుల అంచనా

ఎడపల్లి, మార్చి 23: మండలంలోని వడ్డాపల్లి గ్రామంలో గత 16వ తేదీన కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన వరి పంటను శనివారం మండల వ్యవసాయ విస్తీర్ణాధికారిని జ్యోతి పరిశీలించి నివేదిక తయారు చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రైతులు సరిదాస్, మోయిన్ ఉన్నారు.

రోడ్లపై వడ్లు ఆరబెడితే కఠిన చర్యలు

ఎడపల్లి, మార్చి 23: రైతులు తాము పండించిన వరి పంటను కోసిన తరువాత రోడ్లపై కుప్పలు పోయడం కాని ఆరబెట్టడం కాని చేయకూడదని ఎస్సై వంశీ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వడ్లు రోడ్డుపై పోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు మీద వడ్లు కుప్పలుగా పోసినా ఆరబెట్టినా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే హోలీ పండుగ సందర్భంగా యువకులు చెరువుల్లో, కాలువల్లో స్నానాలకు వెళ్లినపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



మహిళలకు డ్రోన్‌లను అందజేస్తున్న దృశ్యం

గ్రామీణ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బోధన్ రూరల్, మార్చి 23: గ్రామీణ మహిళకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు ప్రధానమంత్రి నమో డ్రోన్ దీదీ పథకానికి శ్రీకారం చుట్టారు. శనివారం బోధన్‌లో మహిళలకు ఆర్థిక చేయూత కోసం డ్రోన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోర మండల్ ఇంటర్నేషనల్ సీనియర్ నాయకులు పాపిరెడ్డి మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించడంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను రైతులు, మహిళల దరిచేర్చేందుకు ప్రధాన మంత్రి పథకాన్ని రూపొందించారన్నారు. అమలు బాధ్యత దేశ వ్యాప్తంగా ఎరువు కంపెనీలకు అప్పగించగా మన ప్రాంతంలో కోర మండల్ బాధ్యత తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రతినిధులు, డ్రోన్ దీదీలు, జిల్లా అధికారులు మహేశ్వర్‌రెడ్డి, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.


కాలువలో పడి బాలుడి మృతి

నవీపేట, మార్చి 23: మండల కేంద్రంలోని బర్కత్‌పుర కాలనీకి చెందిన ఎండీ మొసిన్(13)అనే బాలుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తోటి పిల్లలతో కలిసి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న అలీసాగర్ కాలువలో స్నానం చేయడానికి వెళ్లాడని నీటి ప్రవాహం ఎక్కువగా ఉండగా అతడికి ఈత రాకపోవడంతో నీటి మునిగి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. ఈ విషయంపై మొదట తోటి పిల్లలు తమ ఇళ్లలో తెలుపకపోవడంతో మొసిన్ ఆచూకీ విషయమై శుక్రవారం రాత్రి వరకు గాలించగా అతని దుస్తులు కాలువ గట్టుపై కనిపించాయని అన్నారు. శనివారం ఉదయం ప్రమాదం జరిగిన కొద్ది దూరంలో కాలువలో మృతదేహం లభ్యమైందని ఆయన పేర్కొన్నారు. మృతుడి తండ్రి హైమద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా మొసిన్ మండల కేంద్రంలోని స్కాలర్స్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. అతడి మృతి పట్ల ఉపాధ్యాయ సిబ్బంది, తోటి విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలకు సెలవు ప్రకటించారు.

యువతి అదృశ్యం

ధర్పల్లి, మార్చి 23: మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన సృజన (20) యువతి అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ శనివారం తెలిపారు. ఈనెల 21న ఉదయం కంప్యూటర్ క్లాస్‌కు ఎప్పటిలాగే నిజామాబాద్‌కు వెళ్లింది. సాయంత్రానికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇంట్లో గాలించినప్పటికీ ఆచూకి లభ్యం కాలేదని ఆయన చెప్పారు. సృజన తండ్రి మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

చికెన్ ధరలు





రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.155	రూ.225	రూ. 265
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.235	రూ. 275

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.68,000	రూ.62,700	రూ.785

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సైతాన్ (హిందీ) (12.50)
: ఓం భీమ్ భుష్ (3.50, 10.15)
: ప్రేమలు (7.00)
స్క్రీన్-2 : ప్రేమలు (1.30)
: కుంగుపూ పాండా4 (ఇంగ్లీష్ 3డీ) (5.10, 7.30)
: సైతాన్ (హిందీ) (9.50)
స్క్రీన్-3 : యమధీరా (1.10)
: యోధా (హిందీ) (4.10)
: లైన్‌మెన్ (7.10, 10.00)
స్క్రీన్-4 : రజాకర్ (12.05, 6.30, 9.45)
: గామి (3.20)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఓం భీమ్ భుష్ (1.45, 7.30, 10.30)
: ప్రేమలు (4.30)
స్క్రీన్-2 : రజాకర్ (10.25, 4.30)
: భీమా (7.40)
: ప్రేమలు (10.30)
స్క్రీన్-3 : రజాకర్ (1.40, 10.40)
: లైన్‌మెన్ (7.35)

దేవి : ప్రేమలు (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : ఓం భీమ్ భుష్ (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : నువ్వు నేను (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : రజాకర్ (11.15, 2.15, 6.15, 9.15)



- నిజామాబాద్ అర్బన్